UNIT V

Lesson 29

విద్యుచ్ఛక్తిని వృథా చెయ్యకూడదు

WE SHOULD NOT WASTE ELECTRICITY

మాష్టరు :	అందరూ క్లాసుకు వచ్చారా?	Have all of you come to the class?
గోపి :	సుబ్బారావు రాలేదండి; రవి కూడా రాలేదు. వాళ్ళు ఇద్దరూ రాలేదు.	Subbarao has not come, sir! Ravi too. Both of them have not come.
విజయ :	మాష్టరుగారూ! ఆ క్లాసులో ఫాన్లు తిరుగుతున్నాయి; లైట్లు వెలుగుతున్నాయి.	Sir! The fans and lights in that classroom are on.
మాష్టరు :	అక్కడ ఎవరున్నారు?	Who is there?
విజయ:	ఎవరూలేరు.	Nobody is there.

మాష్టరు : అయితే ఆ లైట్లు, ఆ ఫాన్లు తియ్యి. మనం విద్యుచ్ఛక్తిని వృథా చెయ్యకూడదు.	Then turn off those fans and lights. We should not waste electricity.
రవి : మాష్టరుగారూ! నేను లోపలికి రావచ్చా?	My I come in, sir?
మాష్టరు : రా! అక్కడ మోహన్ ఏం చేస్తున్నాడు?	Yes. Come in. What is Mohan doing there?
రవి : కిటికీలోనించి రోడ్డు వైపు చూస్తున్నాడు.	He is looking at the road through the window.
మాష్టరు : రోడ్డుమీద ఏమున్నది?	What is there on the road?
రవి : రోడ్డు మీద జనం గుమిగూడుతున్నారు.	A crowd of people is gathering on the road.
మాష్టరు : ఎందుకు?	Why?
రవి : అక్కడ ఏదో వింత జరుగుతోంది. ఒక అబ్బాయి కాయితాలతో రకరకాల పూలు తయారు చేస్తున్నాడు.	Something is happening there. Some one is making different kinds of flowers with paper.
మాష్టరు : మోహన్! వింత తర్వాత చూడ-వచ్చు. ముందు పాఠం విను. పిల్లలూ! మీరందరూ టిప్పు సుల్తాన్ సినిమా చూశారా?	Mohan! You can watch the fun later but pay attention to the lesson first. Children! Have you all seen the film Tippu Sultan?
పిల్లలు: చూశాం సార్.	We have seen it sir.
విజయ: నేను చూడలేదండి.	I did not see, sir.

మాష్టరు :	చాలా మంచి సినిమా. చూడు. అందరూ హోమ్‌వర్క్ చేశారా? ఆరో పాఠం చదివారా?	It is a good film. See it. Have you all done your home-work? Have you all read the sixth lesson?
గోపి :	నేను హోమ్‌వర్క్ చెయ్యలేదు సార్. పాఠం చదివాను.	I have not done my home-work, sir. But I have read the lesson.
విజయ:	నేను పాఠం చదవలేదు మాష్టరు గారూ! మా నాన్నగారు పుస్తకం కొనలేదు. ఇప్పుడు ఆ పుస్తకాలు దొరకటం లేదండి.	I did not read the lesson, sir. My father did not buy the book (for me yet). Now those books are not available, sir!
మాష్టరు :	అలాగా! పెద్దబజారులో ఒక పుస్తకాల కొట్టుంది. అక్కడ అడిగారా?	I see! There is a book-stall in the main bazar. Did you ask (enquire) there?
విజయ:	అక్కడికి వెళ్ళలేదండి.	We did not go there, sir.
రవి :	ఆ పుస్తకాలు ఇంకా మార్కెట్టులోకి రాలేదు సార్.	Those books have not yet come into the market, sir.
మాష్టరు :	సరే! మీకు నేను ఇంతకు ముందు శ్రీరంగపట్నం గురించి చెప్పానా?	Okay! Did I tell you about Srirangapatnam before?
రవి :	మీరు చెప్పలేదు సార్! చరిత్ర మాష్టరుగారు చెప్పారు.	You did not tell, sir! The History teacher told us.
మా :	మీరు శ్రీరంగపట్నం చూశారా?	Have you seen Srirangapatnam?
రవి :	చూడలేదు సార్.	No, sir!

మా	:	ఎల్లుండి ఆదివారం మనం అందరం శ్రీరంగపట్నం వెళ్దాం.	On the Sunday, the day-after-tomorrow, let's all go to Srirangapatnam.
		***	***
శర్మ	:	రవీ! ఇప్పుడా స్కూటరు కడగటం?	Ravi! Is this the time to wash the scooter?
రవి	:	ఇవ్వేళ ఆదివారం గదా?	Today is Sunday. Isn't it?
శర్మ	:	నేనివ్వేళ శ్రీరంగపట్నం వెళ్దాం అనుకుంటున్నాను. నువ్వు గూడా రారాదూ!	I am planning to go tot Sriranga patnam today. Why don't you also come?
రవి	:	స్కూటరు మీదా?	By scooter?
శర్మ	:	అవును.	Yes.
రవి	:	నాకు కూడా శ్రీరంగపట్నం చూద్దాం అని ఉంది. కాని ఈ ఆదివారం హాయిగా ఇంట్లో ఉందాం అను-కుంటున్నాను. నేను ఇంతవరకూ శ్రీరంగపట్నం చూడలేదు.	I too want to see Srirangapatnam. But I want to be at home this Sunday. So far I did not see Srirangapatnam.
శర్మ	:	నువ్వింతవరకూ శ్రీరంగపట్నం చూడలేదా? అయితే బయల్దేరు.	You haven't seen Srirangapatnam yet? Then come on start!
రవి	:	కాదు. ఇవ్వేళ మనం శ్రీరంగపట్నం వెళ్ళవద్దు. జూకు వెళ్దాం.	No. Let's not go to Sriranga patnam today. Let's go to zoo.
శర్మ	:	ఏం?	Why?

రవి :	ఇవ్వేళ శ్రీరంగపట్నంలో ఏదో ఉత్సవం జరుగుతోంది. జనం చాలా మంది వస్తారు. ఆ జనంలో వెళ్ళటం కష్టం.	There is a festival in Sriranga-patnam today. There will be a lot of people. It will not be possible to go in that heavy rush.
శర్మ :	సరే! ఇవ్వేళ జూ చూద్దాం. మా ఆవిడ గూడా వస్తున్నది. మీ ఆవిడను కూడా తీసుకు రారాదూ!	All right! We will go to the zoo today. My wife will also be coming. Why don't you bring your wife too?
రవి :	అలాగే! అందరం వెళ్దాం. పద!	Okay! All of us will go.
శర్మ :	అటువెళ్ళకూడదు. అది వన్ వే ట్రాఫిక్. నేను నిన్న ఈ రోడ్డు మీద కాలేజీ వైపు నించి వస్తున్నాను. అప్పుడు పోలీసు పట్టుకున్నాడు.	We should not go that side. That is one-way traffic. Yesterday I was coming on this road from the college side. Then the police caught hold of me.

DRILLS

a. Build-up drill.

అనుకుంటున్నాను.
చూద్దాం అనుకుంటున్నాను.
పాపను చూద్దాం అనుకుంటున్నాను.
మీ పాపను చూద్దాం అనుకుంటున్నాను.
ఇవ్వాళ మీ పాపను చూద్దాం అనుకుంటున్నాను.

ఉంది.
చేద్దాం అని ఉంది.
పని చేద్దాం అని ఉంది.
ఆ పని చేద్దాం అని ఉంది.
నాకు ఆ పని చేద్దాం అని ఉంది.

b. Substitution drill

Model (i)

రవి అన్నం తినలేదు.
నేను
నేను అన్నం తినలేదు.
అతను
మనం
వాళ్ళు
సుగుణ
మీరు
మేం
అది
అవి

Model (ii)

నేను ఇప్పుడు అన్నం తినవచ్చా?
చపాతీలు చెయ్యి
నేను ఇప్పుడు చపాతీలు చెయ్యవచ్చా?
పాఠం చదువు.
పాట పాడు
ఇంటికి వెళ్ళు

Model (iii)

ఎక్కువగా సినిమాలు చూడకూడదు.
కాఫీ–తాగు
ఎక్కువగా కాఫీ తాగకూడదు.
అన్నం–తిను
రవితో–మాట్లాడు
ప్రయాణం–చెయ్యి
ఆటలు–ఆడు

Model (iv)

రవి పాఠం వినలేదు (చదువు)
రవి పాఠం చదవలేదు.

1. సుగుణ పూలు కొయ్యలేదు (ఏరు)
2. శ్యామల రాలేదు. (వెళ్ళు)
3. శర్మ కలం తీసుకురాలేదు. (తీసుకుపో)
4. పాప అక్కడ కూర్చోలేదు (నిల్చో)
5. మనం రవిని చూడలేదు. (అడుగు)
6. మేం కలం కొనలేదు. (వెతుకు)
7. నువ్వు ఉత్తరం చదవలేదు. (రాయి)

Model (v)

ఇక్కడ పాడకూడదు.
నిల్చో
ఇక్కడ నిల్చోకూడదు.
ఉండు
కూర్చో
మాట్లాడు

Model (vi)

రవి కిటికీలోనించి చూస్తున్నాడు. (గది)
రవి గదిలోనించి చూస్తున్నాడు.

1. పాప ఇంట్లోనించి వస్తున్నది. (స్కూలు)
2. కమల గదిలోనించి మాట్లాడుతున్నది. (ఇల్లు)
3. అతను పెట్టెలోనించి తీస్తున్నాడు. (సంచీ)

Model (vii)

కమలా! నువ్విప్పుడు అన్నం తినరాదూ!
పాఠం–చదువు
కమలా! నువ్విప్పుడు పాఠం చదవరాదూ!
ఇంటికి–పో
కలం–తీసుకురా
పూలు–కొయ్యి

Model (viii)

ఇవ్వేళ మనం పుస్తకం కొనవద్దు.
అడుగు
ఇవ్వేళ మనం పుస్తకం అడగవద్దు.
తీసుకో
చదువు
తీసుకురా

Model (ix) శర్మకు నాటకం చూద్దాం అని ఉంది.
(పుస్తకం–చదువు)
శర్మకు పుస్తకం చదువుదాం అని ఉంది.

1. గిరిజకు పాఠం రాద్దాం అని ఉంది. (పాట–పాడు)
2. పాపకు బిస్కెట్లు తిందాం అని ఉంది. (పాలు–తాగు)
3. కమలకు గుంటూరు వెళ్దాం అని ఉంది. (ఇక్కడికి–రా)
4. ఆయనకు జూకు వెళ్దాం అని ఉంది. (ఇక్కడే–ఉండు)

c. Interlocked substitution drill

Model (i)

సరళా! ఇంటికి ఎప్పుడు వెళ్తున్నావు? (రేపు.)
రేపు వెళ్దాం అనుకుంటున్నాను.

1. హరీ! పరీక్ష రాస్తావా? (వచ్చే సంవత్సరం)
2. కమలా! మీ నాన్న గారు ఆరో తారీకు పుస్తకం కొంటారా? (ఏడో తారీకు)
3. రవీ! ఇప్పుడు లతతో మాట్లాడ్తావా? (రేపు)
4. రఘూ! ఇప్పుడు కాఫీ తాగుతావా? (ఎల్లుండి)

Model (iii)

రవి వచ్చాడా?
ఇంకారాలేదు.

1. సుశీల అన్నం తిన్నదా?
2. పాప పాఠం చదివిందా?
3. శర్మ ఉత్తరం రాశాడా?
4. సుగుణ పాట పాడిందా?
5. నీకు ఉత్తరం వచ్చిందా?

Model (ii)

రవి ఎటు చూస్తున్నాడు?
రవి నా వైపు చూస్తున్నాడు.

1. శర్మ ఎటు వెళ్తున్నాడు? (బజారు)
2. సుశీల ఎటు చూస్తున్నది? (కమల)
3. మీరు ఎటు వెళ్తున్నారు. (గుడి)

Model (iv)

రవి వచ్చాడా? (గోపి)
రవి రాలేదు; గోపి వచ్చాడు.

1. సుశీల అన్నం తిన్నదా?(విజయ)
2. మనం సినిమా చూశామా?(వాళ్ళు)
3. వాడు ఉత్తరం రాశాడా? (నేను)

Model (v)

రవీ, నేనూ మాట్లాడవచ్చా?

రవి మాట్లాడవచ్చు; నువ్వు మాట్లాడ-కూడదు.

1. సుగుణా విజయా పాట పాడవచ్చా?
2. గిరీ గోపీ లోపలికి రావచ్చా?
3. నేనూ వాడూ టీ తాగవచ్చా?

Model (vi)

నా దగ్గర నాలుగు కలాలున్నాయి.

ఒక కలం నాకివ్వరాదూ!గోపి

1. నా దగ్గర మూడు పుస్తకాలున్నాయి.
2. నా దగ్గర ఆరు కాయితాలున్నాయి.
3. దగ్గర మూడు పత్రికలున్నాయి.

Model (vii)

నేను లోపలికి రావచ్చా?

A. రావచ్చు.

B. రాకూడదు.

1. సుగుణ కాఫీ తాగవచ్చా?
2. రవి పాట పాడవచ్చా?
3. విజయ అన్నం తినవచ్చా?

Model (viii)

గోపి ఎటునించి వస్తున్నాడు.(కాలేజి)

కాలేజివైపునించి వస్తున్నాడు.

1. శర్మ ఎటునించి వస్తున్నాడు? (బడి)
2. సుగుణ ఎటునించి వస్తోంది? (గుడి)
3. పిల్లలు ఎటునించి వస్తున్నారు?(తోట)

d. Trasformation drill.

Model (i)

మనం సినిమా చూద్దాం.

మనం సినిమా చూడవద్దు.

1. మనం రవితో మాట్లాడ్డాం.
2. మనం ఇవ్వాళ సరళ ఇంటికి పోదాం.
3. మనం రేపు ఒక కలం కొందాం.

Model (ii)

అతను లోపలికి రావచ్చు.

అతను లోపలికి రాకూడదు.

1. సుగుణ ఊరికి వెళ్ళవచ్చు.
2. శ్యామల కాఫీ తాగవచ్చు.
3. నేను మాట్లాడవచ్చు.
4. అక్కడ కూర్చోవచ్చు.

Model (iii)

నాకు నాటకం చూద్దాం అని వుంది.

నేను నాటకం చూద్దాం అనుకుంటున్నాను.

1. నాకు ఇంటికి పోదాం అని వుంది.
2. ఆమెకు ఒక పాట రాద్దాం అని వుంది.
3. రమకు పూలు కోద్దాం అని వుంది.

Model (iv)

సుబ్బారావు వచ్చాడు.

సుబ్బారావు రాలేదు.

1. శర్మ పాటపాడాడు.
2. సుశీల అక్కడ కూర్చున్నది.
3. విజయ పూలు కోసింది.
4. సుబ్బారావు డబ్బు అడిగాడు.

e. Conversation drill.

Model

రమ : సరళా! నేను పెసరట్టు చేస్తాను. (పాఠం చదువు)

సరళ : పెసరట్టు నేను చేస్తాను. నువ్వు పాఠం చదవరాదూ?

రమ : ఇప్పుడు నాకు పెసరట్టు చేద్దాం అని ఉంది.

సరళ : సరే, అయితే నువ్వే పెసరట్టు చెయ్యి. నేను పాఠం చదువుతాను.

1. విమల : పార్వతీ! ఇప్పుడు నేను బొమ్మ-గీస్తాను. (ఉత్తరం-రాయి)

   పార్వతి : ....

   విమల : ....

   పార్వతి : ....

2. గోపి : రామూ! నేను ఇక్కడికి రవిని తీసుకొస్తాను. (శర్మ-తీసుకురా)

   రాము : ....

   గోపి : ....

   రాము : ....

3. కమల : మోహన్! ఈ సంచీ నేను కొంటాను. (కలం-కొను)

   మోహన్ : ....

   కమల : ....

   మోహన్ : ....

EXERCISES

a. Rewrite the following sentences filling up the blanks with the correct forms of the verbs given in the parentheses.

1. నేను ఇవ్వాళ ఇంట్లో అన్నం .... (తిను) అనుకుంటున్నాను.
2. రమ రేపు కాలేజీకి .... (రా) అనుకుంటున్నది.
3. వాళ్ళు ఇక్కడ .... (కూర్చో) అనుకుంటున్నారు.
4. సుగుణ ఒక పుస్తకం .... (తీసుకో) అనుకుంటున్నది.

b. Answer the following questions as shown in the model:

Model (i)

మనం ఇవ్వాళ మామిడిపళ్ళు తిందామా? (రేపు)
మనం ఇవ్వాళ మామిడిపళ్ళు తినవద్దు. రేపు తిందాం.

1. మనం ఈ గదిలో కూర్చుందామా? (ఆ గది)
2. మనం కన్నడ పుస్తకం తీసుకుందామా? (తెలుగు)
3. మనం ఇప్పుడు రవిని తిడ్దామా? (శర్మ)
4. మనం ఇప్పుడు పూలు కోద్దామా? (సాయంత్రం)

Model (ii)

నువ్వివ్వాళ ఏం చేద్దాం అనుకుంటున్నావు? (సినిమా-చూడు)
నేనివ్వాళ సినిమా చూద్దాం అనుకుంటున్నాను.

1. శర్మ ఇవ్వాళ ఏం చేద్దాం అనుకుంటున్నాడు? (గుంటూరు-వెళ్ళు)
2. రమ ఈ సంవత్సరం ఏం చేద్దాం అనుకుంటున్నది? (బి.ఎ.-చదువు)
3. అతను ఏం చేద్దాం అనుకుంటున్నాడు? (లైటు-వెయ్యి)

Model (iii)

సుబ్బారావు పుస్తకం కొన్నాడా?
కొనలేదు.

1. మీరు పాలు తాగారా?
2. సుశీల వచ్చిందా?
3. రవి కలం తీసుకున్నాడా?
4. నువ్వు ఈ పుస్తకం చదివావా?
5. ఆమె గుంటూరు వెళ్ళిందా?

c. Rewrite the following sentences as shown in the model.

Model (i)

నేను ఇంటికి వెళ్ళాను.
నాకు ఇంటికి వెళ్దాం అని వుంది.

1. నేను శర్మతో మాట్లాడ్తాను.
2. సరళ ఇక్కడే ఉంటుంది.
3. ఆమె ఒక నవల రాస్తుంది.
4. వాళ్ళు సినిమాకు వెళ్తారు.

Model (ii)

సుశీల పాఠం రాయలేదు.
నువ్వు రాయరాదూ!

1. సుశీల డబ్బులు తీసుకురాలేదు.
2. అతను పుస్తకం తీసుకోలేదు.
3. వాడు పాట పాడలేదు.
4. వాళ్ళు డబ్బు అడగలేదు.

Model (iii)

రవితో మాట్లాడవచ్చు.
మాట్లాడకూడదు.

1. సుబ్బారావు డబ్బు అడగవచ్చు.
2. అతన్ని చూడవచ్చు.
3. సుశీల కాఫీ తాగవచ్చు.
4. శర్మ ఇక్కడికి రావచ్చు.
5. నువ్వు ఆ కలం తీసుకోవచ్చు.

Model (iv)

రవీ! నువ్వు పండు కొయ్యి.

A. రవీ! నువ్వు పండుకొయ్యవచ్చు.
B. రవీ! నువ్వు పండు కొయ్యకూడదు.
C. రవీ! నువ్వు పండు క్కోయరాదూ!

1. శారదా! నువ్వు పాలు తాగు.
2. సుశీలా! నువ్వు డబ్బు తీసుకో.
3. గోపీ! నువ్వు ఈ ఉత్తరం చదువు.

VOCABULARY

విద్యుచ్ఛక్తి	electricity
వృథాచెయ్యి	waste (v.)
–వచ్చు	an auxiliary verb denoting *may*
–లోనించి	through
–వైపు	towards
గుమిగూడు	gather (v.i.)
వింత	something which causes wonder; wonder; oddity.
రకరకాలు	different types
తయారుచెయ్యి	prepare; make (v.t.)
హోమ్‌వర్క్	homework
–లోకి	into
ఇంతకుముందు	heretofore; before this; previously
శ్రీరంగపట్నం	Srirangapatnam
–గురించి	about
చరిత్ర	history
స్కూటరు	scooter
అనుకో	think; plan (v)
–రాదూ!	auxiliary used in the suggestive form of the verb.
అనిఉంది / అనివుంది.	have/has a desire that ...
హాయిగా	happily; pleasently
ఇంతవరకు	hitherto; till this time; up to now
–వద్దు	auxilary used in the formation of negative hortative
జూ	zoo
ఉత్సవం	festivity
–ఆవిడ	wife (only when used with a plural pronominal adjective)
–కూడదు	should not
వన్‌వే్ట్రాఫిక్	one way traffic
రోడ్డు	road
పత్రిక	magazine

GRAMMAR NOTES

29.1. In this lesson the infinitive form of the verb is introduced. Infinitive is a type of verbal base (a higher level base) to which certain auxiliary verbs are added. –అ *-a* is added to the verbal base to form the infinitive. Infinitive has no independent usage. infinitive = verbal base + అ *a*

వెళ్ళు+అ= వెళ్ళ	*veḷḷu+a = veḷḷa*	'2.12.2.'
తిను+అ= తిన	*tinu+a = tina*	'2.12.2.'
చెయ్యి+అ= చెయ్య	*ceyyi+a = ceyya*	'2.12.2.'
రా+అ= రా	*rā+a = rā*	'3.13.1.'
నిల్చో+అ= నిల్చో	*nilcō+a = nilcō*	'3.13.1'
చదువు+అ= చదవ	*caduvu+a = cadava*	'2.12.2; 15.5.1'

29.2. The past negative is formed by adding –లేదు *lēdu* to the infinitive. Like present negative (25.3.; 25.3.1) the past negative forms also do not maintain any agreement with the person-gender-number of the subject noun. Hence no personal suffixes are used in the formation of past negative forms.

Past negative → Infinitive + –లేదు *lēdu*

వెళ్ళ+లేదు = వెళ్ళలేదు — 'Did not go'
veḷḷa+lēdu = veḷḷalēdu

నేను వెళ్ళలేదు. — 'I did not go.'
nēnu veḷḷalēdu.

మనం/మేం చెయ్యలేదు. — 'We did not do.'
manaM/mēM ceyyalēdu.

నువ్వు పోలేదు. — 'You did not go.'
nuvvu pōlēdu.

మీరు కొట్టలేదు. — 'You did not beat.'
mīru koṭṭalēdu.

వాడు/అతను/ఆయన అడగలేదు. — 'He did not ask.'
vāḍu/atanu/āyana aḍagalēdu.

ఆమె/ఆవిడ చదవలేదు. — 'She did not read.'
āme/āviḍa cadavalēdu.

అది రాలేదు.	*adi rālēdu.*	'She/It did not come.'
వాళ్ళు/అవి రాలేదు.	*vāḷḷu/avi rālēdu.*	'They (hum. & neut.) did not come'

Compare the present negative form (25.3) with the past negative form. The present negative is formed by adding లేదు *lēdu* to the gerund (25.1) and the past negative is formed by adding లేదు *lēdu* to the infinitive.

29.3. The permissive form is formed by adding –వచ్చు *-vaccu* to the infinitive.

Permissive → Infinitive + –వచ్చు *-vaccu*

వెళ్ళవచ్చు.	*veḷḷavaccu.*	'One may go.'
తినవచ్చు.	*tinavaccu.*	'One may eat.'
రాయవచ్చు.	*rāyavaccu.*	'One may write.'
సుగుణ లోపలికి రావచ్చు.	*suguṇa lōpaliki rāvaccu.*	'Suguna may come in.'
మీరు కాఫీ తాగవచ్చు.	*mīru kāfī tāgavaccu.*	'You may drink coffee.'
వాడు ఇక్కడ కూర్చోవచ్చు.	*vāḍu ikkaḍa kūrcōvaccu.*	'He may sit here.'

29.3.1. The permissive form is used with interrogative marker –ఆ *ā* to express a request for permission.

నేను లోపలికి రావచ్చా?	*nēnu lōpaliki rāvaccā?*	'May I come in?'
రవి టీ తాగవచ్చా?	*ravi ṭī tāgavaccā?*	'Can Ravi drink tea?'

29.4. The negative permissive or prohibitive form is formed by adding –కూడదు *-kūḍadu* to the infinitive.

Negative permissive or prohibitive → Infinitive + –కూడదు *-kūḍadu* to the infinitive

సుగుణ లోపలికి రాకూడదు. 'Suguna should not come in.'
suguṇa lōpaliki rākūḍadu.

రవి టీ తాగకూడదు. 'Ravi should not drink tea.'
ravi ṭī tāgakūḍadu.

మనం అక్కడికి వెళ్ళకూడదు. 'We should not go there.'
manaM akkaḍiki veḷḷakūḍadu.

29.5. –వద్దు is added to the infinitive to form the negative hortative. (For hortative see 26.5. and 26.5.1)

Negative hortative = Infinitive + వద్దు

మనం వెళ్దాం.	*manaM veḷdāM.*	'Let us go.'
మనం వద్దాం.	*manaM vaddāM.*	'Let us come.'
మనం వెళ్ళవద్దు.	*manaM veḷḷavaddu.*	'Let us not go.'
మనం రావద్దు.	*manaM rāvaddu.*	'Let us not come.'

29.6. –రాదూ! *-rādū* is added to the infinitive to form the persuasive form.

Persuasive = Infinitive + రాదూ *rādū*

This form is used to persuade the listener to do the action denoted by the verb.

రవీ! నువ్వు ఇప్పుడు ఇంటికి వెళ్ళరాదూ! 'Ravi! Why don't you go home?'
ravī! nuvvu ippuḍu iMṭiki veḷḷarādū!

సుగుణా! ఈ పుస్తకం చదవరాదూ! 'Suguna! Why don't you read this book?'
suguṇā! ī pustakaM cadavarādū!

29.7. In this lesson the sentence pattern Hortative + form of the verb అనుకో *anukō* 'plan; think' is introduced.

నేను ఇవ్వేళ సినిమా చూద్దాం అనుకుంటున్నాను.
nēnu ivvēḷa sinimā cūddāM anukuMṭunnānu.
'I am planning to see a movie today.'

నేను రవితో మాట్లాడ్దాం అనుకున్నాను.
nēnu ravitō māṭlāḍdāM anukunnānu.
'I planned/wanted to talk to Ravi.'

In this pattern of sentences the subject need not be మనం *manaM* we (incl.) though the horatative form is used (see 26.5).

రవి గుంటూరు వెళ్దాం అనుకుంటున్నాడు.
ravi guMṭūru veḷdāM anukuMṭunnāḍu.
'Ravi is planning to go to Guntur.'

నువ్వు ఏం చేద్దాం అనుకున్నావు?
nuvvu ēM cēddāM anukunnāvu?
'What did you want to do?'

మీరు ఎక్కడికి వెళ్దాం అనుకుంటున్నారు?
mīru ekkaḍiki veḷdāM anukuMṭunnāru?
'Where do you want to go? (Where are you planning to go?)'

29.8. Another syntactic pattern involving the use of hortative is also introduced. This is to express some desire or wish. The pattern is:

Horatative + అనివుంది / అనిఉంది *ani(v)uMdi*

In this pattern of sentence the subject noun (or phrase) must be in dative case; and it need not be మనం *manaM* 'we (incl.)' alone.

నాకు ఇవ్వేళ జూకు వెళ్దాం అని ఉంది.	'I have a desire to go to zoo Today.
nāku ivvēḷa jūku veḷdāM ani uMdi.	(I want to go to zoo today)'
అతనికి తెలుగు సినిమా చూద్దాం అనివుంది.	'He has a desire to see a Telugu movie.
ataniki telugu sinimā cūddāM anivuMdi.	(He wants to see a Telugu movie.)'
మీకు ఆ పని చేద్దాం అనిఉందా?	'Do you have a desire to do that work?
mīku ā pani cēddāM aniuMdā?	(Do you want to do that work?)'

29.9. Notice the use of the gerund (25.1) forms in sentences like:

ఇప్పుడా అన్నం తినటం?	'Is this the time of eating food?'
ippuḍā annaM tinaṭaM?	

In lesson 25 the use of gerund in sentences like.

ఎక్కువగా తినటం మంచిది కాదు.	'Eating more is not good.'
ekkuvagā tinaṭaM maMcidi kādu.	
అక్కడ ఉండటం కష్టం.	'Staying there is difficult.'
akkaḍa uMḍaṭaM kaṣṭaM.	

etc. has been introduced.

29.10. In this lesson directional case marker –వైపు *-vaipu* is introduced. –వైపు *vaipu* is a postposition (4.6.; 8.9).

నావైపు చూడు.	*nāvaipu cūdu.*	'Look towards me.'
స్కూలువైపు వెళ్ళు.	*skūluvaipu veḷḷu.*	'Go towards the school.'

29.11. –లోకి *lōki* (లో *lō* [4.5] + కి *ki* [13.1] లోనించి *lōniMci* (లో *lō* + నించి *niMci* [17.7]). 'through; from inside' are the combinations of two case markers. They also function like postpositions/case markers.

అది మార్కెట్టులోకి రాలేదు. *adi mārkeṭṭulōki rālēdu.*	'It did not arrive into the market.'
రవి ఇంట్లోకి వెళ్ళాడు. *ravi iMṭlōki veḷḷāḍu.*	'Ravi went into the house.'
గోపి కిటికీలోనించి చూస్తున్నాడు. *gōpi kiṭikīlōniMci cūstunnāḍu.*	'Gopi is looking through the window.'
సీత గదిలోనించి వచ్చింది. *sīta gadilōniMci vacciMdi.*	'Sita came out from (side of) the room.'
జేబులోనించి కలం తియ్యి. *jēbulōniMci kalaM tiyyi.*	'Take out the pen from (indide of) the pocket.'

29.12. Notice the use of the instrumental case suffix –తో *-tō* (22.6) in sentences like the following.

కాయితంతో పూలు తయారు చేస్తున్నాడు. 'He is making flowers with papers.'
kāyitaMtō pūlu tayāru cēstunnāḍu.

29.13. –ఆవిడ *-āviḍa* is third person feminine honorific singular pronoun (10.3). When used with a plural pronominal adjective (2.1.; 5.9) it denotes 'wife'. When –ఆవిడ *-āviḍa* is used to denote 'wife' the plural pronominal adjectives మీ *mī,* మా *mā* etc. denote singularity. (Also see 51.3.)

29.14. గురించి *-guriMci* 'about' is a postposition (4.6.l; 8.9).

నా గురించి మాట్లాడకు *nā guriMci māṭlāḍaku.* 'Don't talk about me.'

29.15. Notice the use of the adverb ఇంకా *-iMkā* (9.9) 'still, yet, more' with the verb in past negative, where it means 'yet' in Engish.

రవి ఇంకా రాలేదు. *ravi iṅkā rālēdu.* 'Ravi has not yet come.'